తీరనున్న దారి కష్టాలు

- సీసీ రోడ్డు నిర్మాణం
- కేజీబీవీ పాఠశాల విద్యార్థుల ఇబ్బందులకు చెక్

దస్తురాబాద్, డిసెంబర్ 24 : బాలికల విద్యా అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసింది. ఇందు కోసం ప్రభుత్వ బడులను బలోపేతం చేసింది. నూతంగా ఏర్పాటైన దస్తురాబాద్ మండలంలో 2017-2018 సంవత్సరం నూతన కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని మంజూరు చేసింది. కేసీఆర్ ప్రభుత్వం మండల కేంద్రంలో రూ.3 కోట్లతో నూతన భవన నిర్మాణానికి భూమి చేశారు. 2022లో ఈ పాఠశాల భవనం పూర్తయింది. 6 నుంచి 10 తరగతి వరకు ఉన్న ఈ పాఠశాల 2022లో ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ అయింది. కాగా పాఠశాలలో ప్రస్తుతం 360 మంది విద్యార్థులకు 350 మంది విద్యార్థులు ఇందులో విద్యను అభ్యసిస్తున్నారు. కేజీబీవీ పాఠశాలకు వచ్చే టీచర్లు, విద్యార్థుల తలిదండ్రులు రాళ్లు తేలిన రోడ్డుపై వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడ్డారు. గిరిజన శాఖ ద్వారా బీఆర్ఎస్ సర్కారు మండలంలోని దేవునిగూడెం గ్రామం నుంచి వయా రాంపూర్ మీదుగా మండల కేంద్రంలోని కొత్త గూడెం వరకు దాదాపు రూ.3 కోట్లతో కూడిన బీటీ రోడ్డును మంజూరు చేసింది. కొత్త గూడెం నుంచి కేజీబీవీ మీదుగా మండల కేంద్రం వరకు సీసీ రోడ్డును నిర్మిస్తున్నారు. వారంలో రోజుల్లో సీసీ రోడ్డు పూర్తి కానుంది. టీచర్లు, విద్యార్థుల దారి కష్టాలు తీరనున్నాయి.

కేజీబీవీ పాఠశాలకు వెళ్లే దారిలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులు

రైతులతో ఎమ్మెల్యే రామారావు పటేల్

బైంసాలో జాతీయ రైతు దినోత్సవం

బైంసా, డిసెంబర్ 24 : బైంసాలో శనివారం రాత్రి భట్టిగల్లీలోని మున్నూరు కాపు సంఘ భవనంలో జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయం సేంద్రియ వ్యవసాయం, విధి విధానాలు, పద్ధతులపై వివరించారు. రైతులకు సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, డా. పోశెట్టి, భట్టిగల్లీ సర్పంచ్ తూమోళ్ల దత్తాత్రి, రావుల పోశెట్టి, పురస్తు గోపాల్, సాంప్లీ రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు చర్చిల ముస్తాబు

సోన్, డిసెంబర్ 24 : ఆదివారం జరుగనున్న క్రిస్మస్ వేడుకలకు మండలంలోని మాదాపూర్ ఐబీ వద్ద గల బేతేలు చర్చి ముస్తాబైంది. ఈ వేడుకలకు జిల్లా నుంచే కాకుండా ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుంచి క్రైస్తవులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు. చర్చికి రంగులు వేసి, విద్యుత్ దీపాలతో సుందరంగా ముస్తాబు చేశారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్, డిసెంబర్ 24 : ఖానాపూర్‌లోని సీఎస్ఐ చర్చి సోమవారం జరిగే క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైంది. సోమవారం చర్చిలో ఉదయం 9 గంటల నుంచి ప్రత్యేక ప్రార్థనలు, క్రీస్తు ఆరాధనలు ప్రారంభమవుతాయని చెప్పారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, డిసెంబర్ 24 : మండల కేంద్రంతో పాటు, మున్యాల, దేవునిగూడెం, తదితర గ్రామాల్లోని చర్చిలు క్రిస్మస్ వేడుకలకు ముస్తాబు అయ్యాయి.

సోన్ : క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన మాదాపూర్ చర్చి

ఘనంగా అయ్యప్ప పడిపూజ


మండల పూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

ఖానాపూర్, డిసెంబర్ 24 : ఖానాపూర్‌లోని అయ్యప్ప ఆలయంలో ఆదివారం అయ్యప్ప మండల పూజ కనుల పండువగా జరిగింది. చక్రవర్తుల పురుషోత్తం చారి, ఆలయ గురుస్వామి పిసుపాటి పాపా రావ్ ఆధ్వర్యంలో పడి పూజ నిర్వహించారు. ఈ పూజలో మాజీ ఎమ్మెల్యే, ఎంపీ రాథోడ్ సుమన్, రమేశ్ దంపతులు పాల్గొన్నారు. 18 మెట్లకు పూలు, పండ్లు కర్పూరహారతులతో పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు అడిదెల రాజన్న, గురుస్వాములు కుమ్మరి సురేశ్, సాట్ల శంకర్, స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష దీపోత్సవం

బాసర, డిసెంబర్ 24 : బాసర అమ్మవారి సన్నిధిలో ఆదివారం లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మెదక్‌జిల్లాకు చెందిన శ్రీశ్రీశ్రీ పూజ్యపాద రాజయోగి వెంకటస్వామి, ఆత్మానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ లక్ష దీపోత్సవంలో భాగంగా ఆలయం చుట్టూ పరిసరాల్లో దీపాలను వెలిగించారు. దీంతో ఆలయం దీప కాంతులు మిరుమిట్లు గొలిపాయి. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, స్వామివారి శిష్య బృంధం, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దీపాలను వెలిగిస్తున్న భక్తులు

ఘనంగా దత్త జయంత్యుత్సవాలు

భజనలు చేస్తున్న భక్తులు

గుడిలో సాయిబాబా విగ్రహం

కుంటాల, డిసెంబర్ 24 : మండలంలోని కల్లూర్ దత్త వెంకటసాయి ఆలయంలో ఈ నెల 18 నుంచి దత్త జయంతి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఈ ఉత్సవాలు 26 వరకు జరుగనున్నాయి. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. మహారాష్ట్ర, తెలంగాణలోని భక్తులు సాయిబాబాను దర్శించుకుంటారు. 48 సంవత్సరాల క్రితం దత్త ఘాట్‌పై దత్త వెంకటసాయి ఆలయాన్ని నిర్మించారు. అదే ఆలయాన్ని 17 సంవత్సరాల క్రితం రూ. 1.25 కోట్లతో షిర్డీ తరహాలో నిర్మించారు. భక్తులకు నిత్యాన్నదానం చేస్తారు. ఓ పెద్ద బండరాయిపై ప్రత్యేకంగా నిర్మించిన భవనంలో 40 ఏళ్లుగా నందదీపం వెలుగుతున్నది. 1983లో సికింద్రాబాద్‌కు చెందిన ఉమామహేశ్వర్ అనే భక్తుడు కోరికలు నెరవేరడంతో నంద దీపాన్ని వెలిగించగా ఇప్పటికీ ఆ దీపం వెలుగుతూనే ఉంది.

బాసరలో భక్తుల రద్దీ

బాసర, డిసెంబర్ 24 : బాసర సరస్వతీ అమ్మవారిని ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి భక్తులు తరలి వచ్చారు. ముందుగా గోదావరిలో స్నానం ఆచరించి దర్శనం కోసం దేవస్థానంలో బారులు తీరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

ఆలయంలో భక్తుల సందడి

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న ప్రధానాచార్యులు

ముధోల్, డిసెంబర్ 24 : బైంసాలోని పూలేనగర్ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో శిశువర్గ విభాగంలో ముధోల్‌లోని సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గుండు విసరడంలో కోరి మనోజ్ఞ ప్రథమ స్థానం, బాలుర ఖోఖో టీం, ద్వితీయ స్థానంలో నిలిచి విభాగ్ స్థాయికి ఎంపికైనట్లు ప్రధానాచార్యులు సారథి రాజు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులు జనవరి 6, 7వ తేదీల్లో జరిగే విభాగ్ స్థాయి ఖేల్‌కూద్‌లో పాల్గొంటారని పేర్కొన్నారు.

మర్వాడీ ధర్మశాలలో ప్రత్యేక పూజలు

పూజలు చేస్తున్న మర్వాడీ సంఘం మహిళలు

బైంసా, డిసెంబర్ 24 : బైంసాలోని మర్వాడీ సంఘం ఆధ్వర్యంలో మర్వాడీ ధర్మశాలలో ఆదివారం గోదా రంగనాథ స్వామి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో మర్వాడీ సంఘం మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవతా మందిర నిర్మాణానికి భూమిపూజ

భూమిపూజ చేస్తున్న నాయకులు

కుభీర్, డిసెంబర్ 24 : మండలంలోని పల్సి గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్వర్యంలో గ్రామ దేవతా మందిర నిర్మాణానికి వీడీసీ అధ్యక్షుడు నిమ్మ లక్ష్మణ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కే రాజన్న, ఎంపీటీసీ కొట్టె రాజమణి హన్మాండు భూమి పూజ చేశారు. ఆలయాల నిర్మాణంతో గ్రామ ప్రజల్లో భక్తిభావం పెంపొందుతుందని వారు పేర్కొన్నారు.

విద్యార్థినికి సన్మానం

విద్యార్థినిని సన్మానిస్తున్న శ్రీరామ యూత్ సభ్యులు

బైంసా, డిసెంబర్ 24 : బైంసాలోని వేదం పాఠశాల విద్యార్థి అగస్య జిల్లా స్థాయి క్రికెట్ బెస్ట్ ఆల్‌రౌండర్‌గా ప్రతిభ చూపి స్టేట్ లెవెల్‌కు సెలక్ట్ అయింది. దీంతో ఆదివారం శ్రీరామయూత్ సభ్యులు విద్యార్థిని ని అభినందించారు. రఘువీర్, దత్తాత్రి, వసంత్ పటేల్, అభయ్ పటేల్, దుశ్శంత్, సునీల్, బాల్ రాజ్, భోజన్న, మాణవేంద్ర, సాయినాథ్, గోపాల్, పోశెట్టి, బాజు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్ ఆత్మహత్య

రమేశ్(ఫైల్)

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 24 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని వెంకటాపూర్‌లో ఆర్మీ జవాన్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పట్టణ ఎస్ఐ రాజేశ్వర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాపూర్ కాలనీకి చెందిన గడ్‌చందా రమేశ్ (28) ఆర్మీ జవాన్‌గా కొల్‌కత్తా బార్డర్‌లో పని చేస్తున్నాడు. డిసెంబర్ 15న తన బామ్మర్ది వివాహం ఉండడంతో నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం నాగంపేటకు వచ్చాడు. వివాహ వేడుకలు ముగించుకొని వెంకటాపూర్‌కు వచ్చాడు. ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో తన రూమ్‌లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాలడ్డాడు. ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో ఇంట్లో వారు చూసే సమయానికి ఫ్యాన్‌కు ఉరేసుకొని వేలాడుతూ కనిపించాడు. పోలీసులకు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

హస్గుల్ శివారులో..

బైంసాటౌన్, డిసెంబర్ 24 : మండలంలోని హస్గుల్ శివారులో శ్రీరాముల రమణయ్య (54) ఆదివారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు ఏఎస్ఐ మారుతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బైంసాలోని శాస్త్రీనగర్‌కు చెందిన శ్రీరాముల రమణయ్య కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. రెండు రోజుల క్రితం బయటకు వెళ్లి తిరిగి రాలేదు. హస్గుల్ గ్రామ శివారులో చెట్టుకు ఉరేసుకొని కనిపించడంతో స్థానికులు పోలీసులు, కుటుంబీకులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించారు. రమణయ్యకు భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్ఐ పేర్కొన్నారు.

సాయం అందజేత

దస్తురాబాద్,డిసెంబర్ 24 : మండల కేంద్రానికి చెందిన సిందం నాగ చైతన్యకు దస్తురాబాద్ పోలీసులు రూ.10,000లు వైద్యం కోసం ఆర్థిక సాయం అందజేశారు. పోలీసు సిబ్బంది శ్రావణ్ కుమార్, షఫీ, రమేశ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


కుభీర్ : ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

బైంసాటౌన్ : తిమ్మాపూర్‌లో..

కుభీర్, డిసెంబర్ 24 : కుభీర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1999-2000 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 70 మంది విద్యార్థులు హాజరయ్యారు. గురువులు ఎర్రన్న మాస్టర్, మహేశ్వర్‌రావు, రమేశ్, దత్తాత్రి, లింగన్న, ప్రేంసాగర్‌ను ఘనంగా సత్కరించారు. హెచ్ఎం జే సాయన్న, పూర్వ విద్యార్థులు నరేందర్ గౌడ్, శ్రీనాథ్, తోకల విష్ణు, వైజనాథ్, పెద్దకాపు లక్ష్మణ్, సురేశ్, మహేశ్, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో..

బైంసాటౌన్, డిసెంబర్ 24 : మండలంలోని తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 2006-07 పదో తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. రోజంతా సంతోషంగా గడిపారు. అప్పట్లో తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు పూలమాల, శాలువాతో సత్కరించారు. గడిచిన రోజులు, ప్రస్తుత ఉద్యోగాలు, తదితర విషయాలను ఒకరికొకరు పంచుకున్నారు. ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

యాసంగిలో ఆరుతడి పంటలే మేలు

బైంసా, డిసెంబర్ 24 : నియోజకవర్గంలో సాగుభూములు కలిగిన రైతులు రెండు పంటలు పండిస్తారు. వానకాలంతో పాటు యాసంగిలో కూడా ఒకే రకమైన పంటను సాగు చేయడం ద్వారా వేసవిలో సరిగా నీరందక, దిగుబడి రాక రైతులు నష్టపోయే అవకాశం ఉంటుంది. గంప గుత్తగా కాకుండా ప్రత్యామ్నాయం దిశగా ముందుకెళ్తూ తక్కువ కాలం, తక్కువ నీటి వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని సాగు చేస్తే మంచి లాభాలు వస్తాయి. వానకాలంలో ఉన్న నీటి వనరులతో పాటు వర్షాలు మేలు చేయనున్న నేపథ్యంలో వరి సాగు చేసినా పెద్దగా నష్టం ఉండదు. కానీ యాసంగిలో మాత్రం వేసవి నేపథ్యంలో తక్కువ పంట కాలం ఉండడంతో పాటు తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకుంటే మంచిదని వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. అందులో భాగంగానే ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని వారు కోరుతున్నారు. రైతులు ముందు చూపుతో ఆలోచించి ఆరుతడి పంటలు కూరగాయలు, పెసర్లు వంటి పంటలను సాగు చేసుకుంటే మేలుంటుందని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా నువ్వులు, మక్కజొన్న, వేరుశనగ, బొబ్బెర్లు, పప్పు ధాన్యాలు సాగు చేయవచ్చు.

సాగు చేసిన శనగ పంట

ఆరుతడి పంటలతోనే అధిక దిగుబడి..

ఆరుతడి పంట కాలం తక్కువగా ఉండడంతో పాటు తక్కువ నీటితో ఎక్కువ భూమిలో సాగు చేయవచ్చు. దీంతో పాటు ఈ పంటల నుంచి మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉంటుంది. వానకాలంలో సాగుచేసిన పంట మారిస్తే మంచి ఫలితం రానున్నది. టమాటలతో పాటు పచ్చిమిర్చి దోస, వంగ, పుచ్చకాయలు, మినుములు , పెసర్లు, వేరుశనగ సైతం సాగు చేసుకోవచ్చు. మక్కజొన్న, జొన్న, నువ్వులు, బొబ్బెర్లు, పప్పుధాన్యాలు కూడా సాగు చేయవచ్చు. వీటికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది.

కూచిపూడి నృత్యంలో గిన్నిస్ రికార్డు

ఖానాపూర్ రూరల్, డిసెంబర్ 24 : ఈ నెల 24 తేదీన హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నిర్వహించిన కూచిపూడి మహానాట్యంలో ఖానాపూర్ మండలానికి చెందిన పలువురు చిన్నారులు గిన్నిస్ రికార్డులో తమ పేరును నమోదు చేసుకున్నారు. మొత్తం 8 వేల మంది నాట్యం చేసి గిన్నిస్ రికార్డు సాధించారు. గోసంపల్లెకు చెందిన శివరామకృష్ణ, సోనీ దంపతులు కూతురు శన్విక, గోడలపంపు గ్రామానికి చెందిన రాజ్‌కుమార్, ప్రవంతికి చెందిన వైశాలి, రాజురా గ్రామానికి చెందిన చౌహాన్ రోహి దాస్, ఉమా దంపతుల కూతురు భార్గవి నృత్యాన్ని ప్రదర్శించారు.

తాగి వాహనాలు నడపవద్దు

బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీ చేస్తున్న ఎస్ఐ చంద్రమోహన్

సోన్, డిసెంబర్ 24 : తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని నిర్మల్ రూరల్ ఎస్ఐ చంద్రమోహన్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం నిర్మల్ మండలం లంగ్డాపూర్ గ్రామ సమీపంలోని వాహనాల తనిఖీ నిర్వహించారు. వచ్చిపోయే వాహనదారులకు బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించినట్లు తెలిపారు. సంతోష్, తదితరులున్నారు.